

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

ఆదివారం 7-12-2025 పేజీలు : 12


# కలెక్టర్ జర దేకో!

- దోమకొండ తాలూకాలో ఆర్టీసీ బస్సులతో ఇబ్బందులు
- మా ఊరు మీదుగా ఆర్టీసీ బస్సు నడపండి
- ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు, విద్యార్థులకు ఇబ్బందిగా మారిన విద్య, ఉపాధి లేనివారికి ఘోష కు గ్రామం, కపటం లేని ప్రజలు, ముందు ముందు అనుకుంటారు తెల్లవారితే మాట్లాడుకుంటారు.
- దోమకొండ కోటకు కూత వేటు దూరంలో ఉన్న గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తుల మొర

8 పేజీలో...

# ప్రవర్తన నియమాలకు అనుగుణంగా ఎన్నికలను నిర్వహించాలి



**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 06 ( విజన్ ఆంధ్ర ) : జిల్లాలో నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రవర్తన నియామవాలికి అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో బహుళ దశల గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో, మునుపటి దశల్లో పోలింగ్ పూర్తయినప్పటికీ వెంటనే ఎన్నికల నియమ నిబంధనలు పూర్తి కావని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లాలో మూడు దశలుగా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీలో ఎన్నికలకు సంబంధించి చివరి దశ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియామవళి వర్తిస్తుందని ఆయన తెలిపారు. జిల్లాలోని సంబంధిత గ్రామీణ ప్రాంతాల పరోక్ష ఎన్నికలు పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తన నియామవలి అమలులో ఉండదని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తించే విధంగా అభ్యర్థులు , రిటర్నింగ్ అధికారులు జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు.

# అంగరంగ వైభవంగా అంతర్జాతీయ వేడుక

- రెండు రోజుల పాటు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు
- తరలిరానున్న దేశ విదేశాల ప్రముఖులు
- 27 ప్రత్యేక సెషన్లు.. వివిధ రంగాలపై చర్చలు



10 పేజీలో...

భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కు దేశ విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల నిపుణులు, విద్యావేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు తరలిరానున్నారు. రాష్ట్ర భవిష్యత్తును ఆవిష్కరించే దిశగా జరిగే ఈ గ్లోబల్ సమ్మిట్లో రెండు రోజులపాటు మొత్తం 27 ప్రత్యేక ప్యానెల్ చర్చలు జరుగుతాయి.

# సిపిఐటియు ఐదవ రాష్ట్ర మహాసభలకు శుభారంభం

- రేపటి నుంచి మెదక్ లో మహాసభలు
- కార్మిక హక్కుల కోసం కట్టుబడి పోరాట సంకల్పం

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

8 పేజీలో...

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

- రామగుండం నియోజకవర్గం నవనిర్మాణం జరగబోతున్నది
- దేశ విద్యుత్ అవసరాల్లో 25 శాతం రామగుండం నుంచే ఉత్పత్తి లక్ష్యం
- రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ఠాకూర్.

9 పేజీలో...

# ఎన్నికల పర్వం -మద్యం మయం

- స్థానిక ఎలక్షన్ల జోరు మద్యం అమ్మకాలు జోరుగా షురూ
- మద్యం వ్యాపారులకు మందు అమ్మకాలతో ఎక్కుతున్న డబ్బు నిషా..!
- మద్యం వ్యాపారులకు ఎన్నికల కాలం కలిసి వచ్చినట్టే
- మద్యం తరలింపుకు పెద్ద ప్లానే
- బెల్టు షాపులు సైతం మస్తు బిజీ వైనం
- వ్యాపారుల ఖాతా ఫుల్.. సర్పంచ్ అభ్యర్థుల జేబులు నిల్..

కోదాడ, డిసెంబర్ 06 (విజన్ ఆంధ్ర) : ఎలక్షన్స్ అంటేనే మద్యం జాతర మొదలు అయినట్టు. మందు బాబులు తాగుతే వారికి మద్యం కిక్కు.ఇలా తాగిన ఓటరుకు మందు కిక్కు ఎక్కువైతే పార్టీల అభ్యర్థులకు కాలం కలిసొస్తున్న వైనం పలు సందర్భాల్లో కనిపిస్తూనే ఉంటుంది. ఎన్నికల వేళా విశేషం ఏమో కానీ కాసుల రూపంలో మద్యం వ్యాపారులకు అమ్మినోడికి అమ్మినంతగా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.

4 పేజీలో...





# ఎమ్మెల్యే విజయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన తుమ్మిళ్ళ గ్రామా బీఆర్ఎస్ నాయకులు

అలంపూర్ డిసెంబర్ 6(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ని శనివారం రాజోళి మండలం తుమ్మిళ్ళ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# స్వయంభు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర( తిమ్మప్ప) స్వామి వారికి వెండి వస్తువులు వితరణ



గద్వాల డిసెంబర్ 6(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వేలసిన ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి తాటికుంట గ్రామానికి చెందిన పారిజాతమ్మ వెంకటేష్ వారి కుమారుడు సంతోష్ మాన్విక 250 గ్రాముల వెండి చెంబు గ్లాసు బహుకరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద వారిని సన్మానించారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ - సమస్యలు తీర్చేవారికే ఓటు వేయాలి

**- నందిగామ పంచాయతీ సర్పంచ్ గా కొమ్ము కృష్ణనే ఎన్నుకోండి**

**- నందిగామ ఎన్నికల ప్రచారంలో సినీ నటుడు కొమురక్క**

నందిగామ:డిసెంబర్ 06(విజన్ ఆంధ్ర న్యూస్): ప్రజలకు అందుబాటులో ఉంటూ – ప్రజల సమస్యలు తీర్చేవారికే ఓటు వేయాలని, ప్రజల మంచి కోరే ప్రజల మనిషి కొమ్ము కృష్ణ కత్తెర గుర్తుకు ఓటు వేసి కొమ్ము కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సినీనటుడు కొమురక్క అన్నారు.స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం మండల కేంద్రమైన నందిగామ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొమ్ము కృష్ణ కు మద్దతుగా సినీ ఆర్టిస్ట్ నటుడు కొమురక్క శనివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కొమురక్క మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏకష్టం వచ్చినా నేనున్నానంటూ కొమ్ము కృష్ణ ముందుండి తగిన సహాయ సహకారాలు అందించి గ్రామప్రజలకు ఆపద్బాంధవుడిగా పేరు పొందిన వ్యక్తి కొమ్ము కృష్ణ అని



కొనియాడారు.నందిగామ గ్రామ ప్రజలందరూ కత్తెర గుర్తుకు ఓటు వేసి కొమ్ము కృష్ణ కు తమ మద్దతు తెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లెల్ల బాల్ రెడ్డి, బండారు చంద్రపాల్ రెడ్డి,చాకలి నరసింహ, చించేటి కృష్ణ గౌడ్,ధార లింగం,వార్డు అభ్యర్థి సభ్యులు,ముఖ్యనాయకులు కార్యకర్తలు మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఈశ్వర్ చారీకి సిపిఐ నివాళులు

## ఆత్మహత్యలతో హక్కులు రాకపోవు పోరాటమే మార్గం : సిపిఐ



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6: (విజన్ ఆంధ్ర) : బీసీ రిజర్వేషన్ కోసం ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు కోల్పోయిన సాయి ఈశ్వర్ చారీకి నేడు సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి సిపిఐ నాయకులు శ్రద్ధాంజలులు ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, ఆత్మహత్యల ద్వారా సమస్యలకు పరిష్కారం లభించదని, హక్కులు సాధించేది కేవలం పోరాటం ద్వారానే అని పేర్కొన్నారు. యువత ఎటువంటి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకి పాల్పడరాదని పిలుపునిస్తూ, సాయి ఈశ్వర్ చారీ కుటుంబానికి సిపిఐ పూర్తి అండగా ఉంటుందన్నారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ సహా పలువురు నాయకులు మాట్లాడి, బీసీ హక్కుల కోసం ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్, సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, కే. వెంకటేష్, భీమేష్, శ్రీనివాస్ చారి, ప్రభాకర్, సంజీవ్, వంశీ, నరసింహ, జర్నలిస్ట్ నాయకులు తొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డుల క్రమశిక్షణ సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం

**=సమాజసేవలో,శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డుల పాత్ర కీలకం**

**=పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా.**

గోదావరిఖని డిసెంబర్–06(విజన్ ఆంధ్ర) హోంగార్డుల క్రమశిక్షణ సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 63వ హోం గార్డు రైసింగ్ డే వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. హెడ్క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో హోం గార్డ్ సిబ్బంది అద్భుతమైన పరేడ్‌ను ప్రదర్శించారు. ఈ పరేడ్‌కు కమాండర్‌గా హోం గార్డ్ ఆర్ఐ పెద్దన్న వ్యవహరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పరేడ్‌ను స్వీకరించి గౌరవ వందనం అందుకున్నారు. అనంతరం హోం గార్డుల ప్రదర్శనను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... హోం గార్డుల సేవలు పోలీసు శాఖకు ప్రధాన బలమని, వారికి ఉన్న అంకితభావం, క్రమశిక్షణ ప్రశంసనీయమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, క్రైమ్ నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో హోం గార్డులు చూపుతున్న సేవలు అమూల్యమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో విశిష్ట ప్రతిభ కనబరచిన హోం గార్డులను కమిషనర్ ప్రశంస పత్రాలతో సత్కరించారు.

కార్యక్రమం అనంతరం కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్‌లో సీపీ అంబర్ కిషోర్ ఝా పోలీసులు అధికారులతో కలిసి మొక్కలు నాటారు.

ఈ పరేడ్ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ , స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేంద్ర గౌడ్, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సంపత్, ఆర్ఎస్ఐలు హోంగార్డ్ సిబ్బంది ఏఆర్ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# వారంరోజులుగా శవంతో సహా ఒంటరిగా బాధిత కుటుంబానికి అండగా తెలంగాణ పోలీస్

**ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని గుర్తించి, కేసు నమోదు తర్వాత సహాయహస్తం**

**- ఎన్జీవో సహకారంతో 'హోమ్ ఫర్ డిసేబుల్' లో చేరుస్తూ మానవత్వం చాటిన పోలీసులు**

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర) : దాదాపు వారం రోజుల క్రితం 76 ఏళ్ల వృద్ధుడు స్వామి దాస మరణించిన తరువాత, ఆర్థిక ఇబ్బందులతో, ఎవరిని అడగాలో తెలియని స్థితిలో వారి కుటుంబ సభ్యులు శవంతో కలిసి ఇంట్లోనే ఉండిపోయిన హృదయ విదారక సంఘటన వెలుగులోకి వచ్చింది. చుట్టుపక్కల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిర్వహించారు. తదనంతరం విచారణలో తెలిసిందేమిటంటేఆ కుటుంబం తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధపడుతుండటంతోపాటు, ఎవరి వద్ద సహాయం అడగడానికి కూడా సిగ్గు, ఆత్మాభిమానం అడ్డు వచ్చిందని బయటపడింది. వృద్ధుడు మరణించినప్పటి నుంచి వారంలో పైగా ఇంట్లోనే ఉండి, ఎవరితోనూ మాట్లాడని పరిస్థితి కలకలం రేపింది.



మానవత్వం మరువని తెలంగాణ పోలీస్ వెంటనే చర్యలు తీసుకుని, ఎన్జీవో సాయంతో బైబిల్ హౌస్ సమీపంలోని " వికలాంగుల ఆశ్రమంలో జాయిన్ చేయడం జరిగింది." లో ఆ కుటుంబాన్ని నిన్న జాయిన్ చేశారు. కేవలం కేసు నమోదు చేసి పక్కకు తప్పుకోకుండా, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తూ పోలీస్ వ్యవస్థ తమ సేవా భావాన్ని మరొకసారి చాటుకుంది."కేవలం కేసులు నమోదు చేయడం, విచారణ మాత్రమే కాదు%ా% అవసరమైతే అంతకుమించిన సేవ చేయడానికి సిద్ధం" అని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు. తెలంగాణ పోలీస్ మానవత్వం మరోసారి వెలుగులోకి వచ్చిన సంఘటనగా ఈ ఘటన చర్చనీయాంశమైంది.

# పూరి గుడిసెలో ఆదివాసీ విద్యార్థులకు చదువులు



గాదిగూడ,06(విజన్ ఆంధ్ర ):పాఠశాల భవనం లేక పూరి గుడిసెను బడిగా మార్చుకున్నారు.అదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలంలోని ధర్మగూడ ఐటీడిఏ పరిధిలోని టిడబుల్యూ పిఎస్ పాఠశాల భవనం సితిలావస్థకు మారింది.కొత్త భవనం నిర్మించలేక పోవడంతో వేరే మార్గం లేక ఓ పురిగుడిసెలో ఆదివాసీ విద్యార్థులు పాఠాలు నేర్చుకుంటున్నారు.ఆ బడికి సిఆర్టీ ఉపాధ్యాయుడు ఉన్నా పిల్లలకు ప్రైవేట్ దిట్టుగా విద్య అందిస్తున్నారు.మొత్తం ఇక్కడ 20 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.భవనం లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని కొత్త భవనం మంజురు చేసి అతీత్వరగా పాఠశాల భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# "పేదల ఇళ్లు కూల్చడం దుర్మార్గం" జేరిపోతుల విజయభాస్కర్

**- "కమలబాయి-బాబానగర్‌లో ఉద్రిక్తత"**

**- "బుల్డోజర్ ముందు నిలిచిన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జేరిపోతుల విజయ్ భాస్కర్"**

ఉప్పల్, డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర):నాచారం బాబా నగర్, కమల బాయి నగర్ ప్రాంతాల్లో హైడ్రా అధికారులు పేదల ఇళ్లను కూల్చి వేస్తుండగా అక్కడకు చేరుకున్న తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జేరిపోతుల విజయభాస్కర్ మాట్లాడుతూ "దశాబ్దాలుగా ఉన్న 150 పేద కుటుంబాల ఇళ్లను ఇలా ఒక్కసారిగా నేలమట్టం చేస్తే వారి ఎంత బాధ ఉంటుందో ప్రభుత్వానికి తెలియదా అని, ఇళ్లు కూల్చేస్తుంటే చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు రోడ్డు మీద నిలబడి గొంతు బిగుసుకుందని, ఇది అభివృద్ధి కాదని పేదల జీవితాలు చీల్చేయడమని" ప్రజలు రోదిస్తుండగా ఆయన బుల్డోజర్ ముందుకెళ్లి నిలబడి "పేదల ఇళ్లను రక్షించాలి. వీళ్లకు న్యాయం చేసే వరకు నేను వెనక్కి అడుగు వేయను" అని స్పష్టం చేశారు. కూల్చివేతలతో బాధలో కూలిన ప్రజలు విజయ్ భాస్కర్ నిలదొక్కుకుని మాట్లాడిన మాటలకు కాస్త ధైర్యం పొందినట్లుగా కనిపించారు.



# వినియోగదారుల అభిరుచులకు వేదికగా సఖి ఎగ్జిబిషన్ ప్రారంభం




కొంపల్లి, డిసెంబర్ 6: (విజన్ ఆంధ్ర) : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కన్వెన్షన్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న "సఖి ఎగ్జిబిషన్"ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన ఆయను మహిళల ఆవిష్కరణలకు, చిన్న వ్యాపారాల అభివృద్ధికి, కొత్త ఉత్పత్తుల పరిచయానికి ఈ విధమైన ఎగ్జిబిషన్‌లు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. వినియోగదారుల అభిరుచులు, అవసరాలను నేరుగా తెలుసుకునే అవకాశాన్ని అందించే వేదికలుగా ఇవి పనిచేస్తాయని అన్నారు. తద్వారా స్థానిక వ్యాపారాలు మరింత అభివృద్ధి చెందడానికి ఇది దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ హస్తకళలు, డిజైనర్ డ్రెస్సులు, హెూమ్ డెకర్, జ్యువెలరీ తదితర విభాగాలతో సఖి ఎగ్జిబిషన్ రెండు రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ఉండనుంది.

# ఘనంగా డాక్టర్ బి ఆర్. అంబేద్కర్‌కి నివాళులర్పించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్



అలంపూర్ డిసెంబర్ 6(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూడలిలో భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచం మేధావి,న్యాయ శాస్త్ర కోవిదులు, మానవతావాది గొప్ప సంఘసంస్కర్త,స్వాతంత్ర్యం, సమానత్వం, సామాజిక న్యాయాన్ని అందించిన గొప్ప దార్శనికులు బహుముఖ ప్రజ్ఞాశాలి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ (న్యాయవాది) అ మహనీయుని స్మరిస్తూ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులు, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం అమరుడైన సాయి ఈశ్వర చారికి నివాళులు




ఉప్పల్, డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర): చిల్కానగర్,ఉప్పల్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ప్రాణత్యాగం చేసిన సాయి ఈశ్వర చారిని చిల్కానగర్ చౌరస్తాలో ఘనంగా స్మరించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. తర్వాత ఉప్పల్ చౌరస్తాలో వరంగల్ హైవే దిగ్బంధం చేసి బీసీ రిజర్వేషన్ల అమలు కోరుతూ నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నేర్ధం భాస్కర్ గౌడ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్, అంబటి జగదీష్ ముదిరాజ్, జల్లి మోహన్, గోనె శ్రీకాంత్, పుప్పాల వెంకటేశ్వర్లు, గడ్డం సాయి, బాల్ చందర్, తెలంగాణ సంపత్, పిట్టల నరేష్ ముదిరాజ్, కొంపల్లి రవీందర్ పాల్గొన్నారు.

# మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



బోడుప్పల్,డిసెంబర్ 06(విజన్ ఆంధ్ర) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ని శాలువాతో సత్కరిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అయన ప్రజాసేవ, పట్టుదల, నగరాభివృద్ధి కోసం చేసిన కృషిని ప్రశంసించారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్న లక్ష్యంతో భవిష్యత్ కార్యాచరణపై సుస్థిర నిర్ణయాలు తీసుకోనున్నట్లు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మైనార్టీ అధ్యక్షులు జిలాని పాషా, యూత్ అధ్యక్షులు ప్రభు,రాజశేఖర్, సతీష్,మల్లం వెంకటేష్ గౌడ్, మధుసూదన్ రెడ్డి,జోసెఫ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎన్ పురం సర్పంచ్ గా దండ్ల అనురాధ భారీ మెజార్టీతో గెలిపించండి

## పోచారం భాస్కర్ రెడ్డి



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31 (విజన్ ఆంధ్రా) : భారతదేశ ఉక్కుమనిషి, దేశ సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పర్యావరణ ప్రేమికుడు, సామాజిక వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ అన్నారు.

సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం సూరారం చౌరస్తాలో నార్త్ సిటీ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ "అప్పటి నైజాం పాలనలో హైదరాబాదును భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ పోషించిన పాత్ర చరిత్రలో బంగారు అక్షరాలతో నిలిచిపోతుంది అని తెలిపారు. విద్యార్థులు ఆయన దేశభక్తి, నిబద్ధతను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి" అని అన్నారు. ఈ ర్యాలీలో విద్యార్థులు సర్దార్ పటేల్ చిత్రపటాన్ని పట్టుకొని దేశభక్తి నినాదాలు చేస్తూ తిరిగారు . ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటీ రమేష్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు తెలిపిన నాయకులు

## భారత రాజ్యాంగం రూపంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బ్రతికే ఉన్నారుః జింక శ్రీధర్



వేములవాడ ఆర్ సి డిసెంబర్ 06 (విజన్ ఆంధ్ర) : వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భౌతికంగా మరణించి 69 సంవత్సరాలు అవుతున్నప్పటికీ భారత రాజ్యాంగం ద్వారా జీవించే ఉన్నాడని, దేశ ప్రజలకు సమానమైన హక్కులు కల్పించడం కోసం తన కుటుంబాన్ని సైతం త్యాగం ... అంబేద్కర్ అని కొనియాడారు. నేటి సమాజం అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని మహనీయుల ఆశయ సాధనకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుక రమేష్, పిట్ల సతీష్, గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీధర్, సుంకపాక వినయ్, మల్లారం హరీష్, నేదూరి రాజు, నేదురి శ్రీకాంత్, నాగేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# రేవూరు 12వ వార్డు అభ్యర్థిగా విద్యావంతుడు కొమ్ము మహేష్ (బీటెక్) నామినేషన్ దాఖలు



హుజూర్ నగర్ డిసెంబర్ 06 (విజన్ ఆంధ్ర) సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలం రేవూరు గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా రేవూరు 12వ వార్డు అభ్యర్థిగా విద్యావంతుడు కొమ్ము మహేష్ (బీటెక్) నామినేషన్ దాఖలు చేశారు. సూర్యాపేట జిల్లా, మేళ్లచెర్వు మండలం, రేవూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 12వ వార్డుకు గాను, కూటమి తరపున వార్డు సభ్యులు అభ్యర్థిగా కొమ్ము మహేష్ (బీటెక్) శుక్రవారం నాడు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా కొమ్ము మహేష్ సోషల్ మీడియా వేదికగా మాట్లాడుతూ12వ వార్డులో నివసిస్తున్న గౌరవనీయ ఓటర్లందరూ నా విజయం కోసం సహకరించాలని రేవూరు గ్రామ పంచాయతీకి నిస్వార్థంగా సేవ చేసే అదృష్టాన్ని నాకు కల్పించాలని అభ్యర్థిస్తున్నాను. వార్డు అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుతున్నాను. అని విజ్ఞప్తి చేశారు.

కొమ్ము మహేష్ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ఆయన మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వార్డు ఎన్నికల్లో కొమ్ము మహేష్ గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## తానూర్ లో నామినేషన్లను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్



నిర్మల్, డిసెంబర్ 05(విజన్ ఆంధ్ర): ?రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ ఆయేషా మస్రత్ ఖాన్ శనివారం నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బెల్ తరోడా క్లస్టర్‌ను సందర్శించారు, మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం సాయంత్రంతో ముగియగా అబ్జర్వర్ ఈ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు, ?అధికారులతో మాట్లాడిన ఆమె ఎన్నికల ప్రక్రియ సజావుగా పారదర్శకంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, నామినేషన్ల ఘట్టంలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు అబ్జర్వర్‌కు వివరించారు, పరిశీలకుల వెంట ఎంపీడీవో శ్రీధర్, ఎంపీఓ అమీర్ ఖాన్, అధికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కోర్టు బార్ హాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

### పూలమాలవేసి నివాళులర్పించిన న్యాయవాదులు

### వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

వేములవాడ ఆర్ సి డిసెంబర్ 06 (విజన్ ఆంధ్ర) : అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో శనివారం బార్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బార్ అధ్యక్షులు గుడిసె సదానందం అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, పొత్తూరు అనిల్ కుమార్,పిట్టల మనోహర్, కటకం జనార్ధన్, గుజ్జే మనోహర్, నాగుల సంపత్ కుమార్, బొజ్జ మహేందర్ బీమా మహేష్ బాబు, ఒద్యారం వేణు,పొత్తూరు మల్లేశం తదితరులున్నారు.

## కారేపల్లిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

### - అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు



కారేపల్లి డిసెంబర్ 6( విజన్ ఆంధ్ర) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతినీ కారేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం,సింగరేణి మండల శాఖల ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వివిధ పార్టీల నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ఎస్కే గౌస్ ఉద్దీన్,మేదరి ప్రతాప్,బానోత్ రామ్మూర్తి నాయక్ లు మాట్లాడుతూ...సామాన్య ప్రజలకు శక్తినిచ్చిన ఓటు హక్కును రాజ్యాంగంలో స్థాపించి ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు.ఆయన చూపిన సామాజిక న్యాయం,సమానత్వం,స్వేచ్ఛా విలువలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం విద్య ఉపాధి ఆర్థికస్వావలంబన హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశానికి దిశానిర్దేశం చేస్తుందన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించే దిశగా రాజ్యాంగం కల్పించిన అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు సోమందల నాగరాజు,కార్యదర్శి ఆదేర్ల రామారావు,మండల కన్వీనర్ భోగిళ్ళ వెంకటేశ్వర్లు,కుల పెద్ద ఆదేర్ల అంజయ్య,ఆదేర్ల రాములు,ఆదేర్ల శంకర్,మహిళా నాయకురాలు పప్పుల నిర్మల, భీముడు,తాజుద్దీన్,యాకూబ్ అలీ,ఆదేర్ల నాగరాజు,తలారి అనిల్,చెవుల చందు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కాలనీలో పాత విద్యుత్ స్తంభాల తొలగింపు %-% కొత్త స్తంభాల ఏర్పాటు

### -నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను పరిరక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



–ఉప్పల్, డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర): చిల్కానగర్ డివిజన్ సీతారామ కాలనీలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతన స్తంభాలను ఏర్పాటు చేయించేలా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చర్యలు తీసుకున్నారు. కార్పొరేటర్ అభ్యర్థనపై వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ, పాత స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. నూతన స్తంభాల ఏర్పాటుకు కార్పొరేటర్ గీతా ప్రవీణ్‌కి కాలనీ అధ్యక్షుడు గూడూరు రమేష్, సభ్యులు రామాంజనేయులు తదితరులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కాలనీ సభ్యులు బరంపేట రమేష్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల పర్వం -మద్యం మయం

కోదాడ, డిసెంబర్ 06 (విజన్ ఆంధ్ర) : ఎలక్షన్స్ అంటేనే మద్యం జాతర మొదలు అయినట్టు. మందు బాబులు తాగుతే వారికి మద్యం కిక్కు.ఇలా తాగిన ఓటరుకు మందు కిక్కు ఎక్కువైతే పార్టీల అభ్యర్థులకు కాలం కలిసొస్తున్న వైనం పలు సందర్భాల్లో కనిపిస్తూనే ఉంటుంది. ఎన్నికల వేళా విశేషం ఏమో కానీ కాసుల రూపంలో మద్యం వ్యాపారులకు అమ్మినోడికి అమ్మినంతగా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో సర్పంచ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఎన్నికలు ఈనెల 14 వ తేదీన నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఒకపక్క అభ్యర్థుల ఎన్నికల ప్రచార పర్వం మొదలు కావడంతో ఎన్నికల హడావిడి మొదలైంది. దింతో మద్యం వ్యాపారులకు డబ్బే డబ్బు ఇక కొదవ లేదంటూ పబ్లిక్ టాక్ మొదలయ్యింది..

**మద్యం వ్యాపారులకు ఎన్నికల లక్...**

**వరుస ఎన్నికలు కలిసి వస్తున్నాయా..!**

పల్లెలలో పంచాయతీ పోరు రసవత్తరంగా సాగుతుండడంతో ఎన్నికల ప్రచారం పర్వం వేళ మద్యం సుక్కకు కొదవ లేకుండా పోవడంతో వైన్ షాపులా జోరు..బెల్టు షాపుల దందా మొదలుపెట్టారు. దీంతో మద్యం వ్యాపారుల గల్లా పెట్టెలు నిండిపోతున్నాయి, సర్పంచ్ అభ్యర్థుల జేబులు మాత్రం ఖాళీ అవుతున్నాయి. జరగబోయే పంచాయతీ పోరులో కొద్ది రోజులకు ముందుగానే పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు ఆయా పార్టీల ఓటర్లను, నాయకులను ప్రసన్నం చేసుకోవడానికి మార్గంగా మద్యం ఆశ చూపించి కొందరు ఓటరు నాడిని పట్టాలని తాపత్రయపడుతున్నారు.

**అభ్యర్థుల దాబూ.. దర్జాలతో వైన్స్ వ్యాపారులకు.. ఇక తగ్గేదేలే**

అప్పో.. సప్పో చేసి సర్పంచ్ ఎన్నికల అభ్యర్థులు గెలుపు కోసం ఆరాటాలు పడుతున్న వేళ పలు ఆసక్తికర విషయాలు మన కంట పడుతూనే ఉన్నాయి. దీంతో మద్యం అమ్మకాలు ఎన్నికలవేళ ఉపు అందుకుంటున్నాయి. డబ్బులు పోయిన ఓటరు జారిపోకుడదని ఆనే విధంగా అభ్యర్థుల దర్జామాటలతో గెలుపు ధీమాతో మద్యంను గ్రామంలో ఏరులై పారిస్తున్నరు కొందరు నాయకులు.మద్యం సీసా పట్టుతో లిక్కర్ బిజినెస్ మేన్లకు బాటిళ్ల అమ్మకాలు జోరందుకున్నాయని చెప్పవచ్చు. కోదాడ నియోజకవర్గంలోని కోదాడ, అనంతగిరి, మునగాల, చిలుకూరు, నడిగూడెం, మోతే, మండలాలలో మొదలగు

**గ్రామపంచాయతీలు మొత్తం 109 వుండగా..**

ఇలా ప్రతి మండలం లోని గ్రామపంచాయతీల వివరాలు పరిశీలిస్తే కోదాడ మండలంలో గ్రామపంచాయతీలు16 ఉన్నాయి. అనంతగిరి మండలంలో 20 గ్రామ పంచాయతీలు, చిలుకూరు 17, మునగాల 23, నడిగూడెం లో 16, మోతే 17

గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉంది.ఈ మేరకు ఇప్పటికే కొన్ని గ్రామపంచాయతీలు ఏకగ్రీవం దిశగా అడుగులు వేశాయి.అయిన కూడా మద్యం విక్రయాలు మాత్రం అడగడం లేదు ఓటు వేసి ఎన్నుకొక పోయిన ప్రాజాభిప్రాయం మేరకు అభ్యర్థి ఎన్నిక జరిగింది.ఇరు వర్గాల ఓటర్లు మధ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం విశేషం.

**నూతన మద్యం లైసెన్స్ దారులకు శుభారంభమే..**

జరుగుతున్న ఎన్నికలు నూతన మద్యం లైసెన్స్ దారులకు శుభారంభం అనే చెప్పాలి.వరుస ఎన్నికలు నూతన మద్యం వ్యాపారులకు కొదువ లేకుండానే కలిసివస్తుందనే చెప్పాలి. రెండేళ్లపాటు విక్రయాలకు లైసెన్స్ పొందిన వ్యాపారులు ప్రారంభంలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలతో గ్రామాల్లో మద్యం విక్రయాలు భారీగా పెరిగే అవకాశాలు లేకపోలేదు. స్థానిక ఎన్నికలు మద్యం వ్యాపారులకు భారీగానే కిక్కు తేనున్నాయి. వరుస ఎన్నికలతో అమ్మకాలతో విచ్చల విడిగా ఉంటుందని ప్రచారం మాత్రం జరుగుతోంది. తొలుత సర్పంచ్ ఎన్నికలు తర్వాత మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు జరుగనున్నాయి.వీటి అనంతరం మున్సిపల్ ఎన్నికలు కూడా త్వరలోనే నిర్వహించనున్నారు. ఈ మేరకు మద్యం నిల్వలను వ్యాపారులు ముందస్తుగా సిద్ధం చేసుకుంటున్నారుని తెలుస్తుంది. ఏది ఏమైనా మద్యం అమ్మకాలకు శుభ చుచికంగా స్థానిక ఎన్నికల మొదలు కావడం వ్యాపారులకు లాభాలు జోరుగా వస్తున్నాయని చెప్పక తప్పదు.. ఇక మద్యం వ్యాపారులకు రెండేళ్ల పాటు ఉండే లైసెన్సు డిసెంబర్ 1 నుంచి మొదలవుతుండగా పంచాయతీ ఎన్నికలు కూడా ఇపుడే జరుగుతుండటంతో వారికి కలిసి వస్తుంది. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముందు గానే మద్యం నిల్వలు ఉంచుకునేందుకు వ్యాపారులు సిద్ధమవుతున్నారు. పాత మద్యం షాపుల యజమానుల లైసెన్సు గడువు నవంబర్ నెలాఖరుతో పూర్తి అయింది. ఇక కొత్త లైసెన్సు దారులవి డిసెంబర్ 1 నుంచి మొదలై 2027 నవంబర్ చివరి వరకు ఉంటుంది. కొత్త లైసెన్సు దారులకు మద్యాన్ని కూడా నవంబర్ నెల 28 నుంచి కేటాయింపులు చేసినట్లుగా తెలుస్తుంది. దానికి అనుగుణంగా కోటాను రిలీజ్ చేసి డిసెంబర్ 1 నుంచి అమ్ముకునేందుకు అనుమతులు మంజూరు చేశారు.

**కలిసి వస్తున్న ఎన్నికలు...**

ఈ యేడు మద్యం లైసెన్సులు వచ్చిన వారికి స్థానిక సంస్థల ఎన్నికలు లక్ రూపంలో కలిసి వస్తున్నాయి. ఈ ఎన్నికలు డిసెంబర్ నెలలో జరుగుతుండటంతో లైసెన్సు ఆరంభమైన నెల నుంచే వారికి కలిసి రానుంది. గ్రామ పంచాయతీతో పాటు మండల, జిల్లా పరిషత్ ఎన్నికల సందర్భంగా మద్యం అమ్మకాలు భారీగా ఉండనున్నాయి. ప్రతి ఎన్నికల్లో మద్యం కొనుగోలు ఎక్కువగా ఉంటుంది. ప్రచారం ఉన్నన్ని రోజులు మద్యం వ్యాపారం జోరు కొనసాగుతోంది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా తమ అనుచర వర్గం కోసం ముందుగానే మద్యాన్ని అందుబాటులో ఉంచే విధంగా కొత్త లైసెన్స్ దారులతో ఒప్పందాలు చేసుకుంటున్నారని విలేజ్ టాక్ వినపడుతుంది. ఎన్నికల ప్రచారంలో వార్డు, సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసేవారు కనీసం పది రోజుల పాటు తమ అనుచర వర్గానికి మద్యాన్నిఅందించే అవకాశం ఉంది. మద్యం లైసెన్సులు వచ్చిన ఆరంభంలోనే ఈ ఎన్నికలు వస్తుండటంతో వారికి కలిసి వస్తుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు జరుగనున్నాయి. వీటి తర్వాత మున్సిపల్ ఎన్నికలు కూడా నిర్వహించనున్నారు. వరుస ఎన్నికలు వ్యాపారులకు కలిసి వస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మద్యం అమ్మకాలు ఎక్కువగా జరుగనుండటంతో ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా అప్రమత్తం అయ్యారు. ఎక్కువ మొత్తంలో మద్యం నిల్వలు డిపోలో అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారని సమాచారం..మొత్తంగా మద్యం లైసెన్సు దారులకు ఈ ఎన్నికలు లక్ రూపంలో కలిసి వస్తున్నాయి..

**గ్రామ ఓటర్లకు తీరు మారాలి**

అసలు గ్రామపంచాయతీ ఎన్నికలంటే గ్రామ అభివృద్ధికి క్రియాశీలకమైన పాత్రను పోషించేవి ఎన్నికలు. సర్పంచ్ అభ్యర్థులు ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రయత్నిస్తే నిరాకరించడమే ప్రత్యామ్నాయ చర్య. మద్యానికి లొంగితే అది గ్రామ అభివృద్ధికి కుంటుపడే అవకాశం ఉంది.దీంతో ఆ ఓటర్లే అభివృద్ధికి ఆటంకాలుగా మారడం సబబు .ప్రతి ఓటరు నాయకుల ప్రలోభాలకు లొంగకుండా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తులను ఎన్నుకోవాలని ప్రజలు ఆలోచిస్తే బావుండు.

## అంబేద్కర్ జీవితం స్పూర్తిదాయకం

### గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ కే రాజు




గద్వాల డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గద్వాల, వీరాపురం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో పాఠశాల ప్రిన్సిపల్ కే రాజు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్పూర్తి దాయకమన్నారు. అంబేద్కర్ జీవిత పర్యంతం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి శ్రీనివాసులు, శశిధర్, ప్రేమ్ కుమార్, బంగారు తేజ, విజయలక్ష్మి, భీమేష్, రాజేశ్వరి, శ్యామ్, శీను, నాగరాజు, రాజశేఖర్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సేవలతోపాటు - ప్రజాసేవకై ముందుకు

**- విద్యావంతురాలైన భార్య కవితను సర్పంచ్ బరిలో నిలిపిన జర్నలిస్టు.**

**- కవిత ద్వార నర్సప్పగూడ గ్రామానికి వరించనున్న మహర్దశ.**

**- బలం బలగంతో గెలుపు దిశగా అడుగులు.**



నందిగామ:డిసెంబర్ 06(విజన్ ఆంధ్ర న్యూస్): సీనియర్ జర్నలిస్టుగా అక్షరమే ఆయుదంగా ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం చేత పరిష్కరించి ఎంతోమంది జీవితాలకు వెలుగులు అందించిన సీనియర్ సాక్షి జర్నలిస్ట్ గోవిందు కర్ణప్ప సతీమణి గోవింద్ కవిత ను నర్సప్పగూడ సర్పంచ్ అభ్యర్థిగా (బ్యాటు గుర్తుతో) నిలపడం ఆ గ్రామ ఓటర్లు అదృష్టంగా భావిస్తున్నారు. సమస్యలు తెలిసిన వ్యక్తిగా పరిష్కరించే సత్తా ఉన్న సీనియర్ జర్నలిస్ట్ కర్ణప్ప సతీమణి కవిత సర్పంచ్ గా గెలుపు సులభతరం అంటున్నారు నర్సాప్పగూడా గ్రామప్రజలు. విద్యావంతురాలైన కవిత తన భర్త అడుగుజాడల్లో నడుస్తూ కుటుంబ, బందు,బలగంతో,గ్రామ పెద్దల ఆశీర్వాదంతో విజయం వైపు దూసుకుపోతున్నారు. నర్సప్పగూడ ప్రజలు సర్పంచ్ అభ్యర్థి కవితను ఆశీర్వదించి తమ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. నర్సాప్పగూడా గ్రామంలో బ్యాటు గుర్తుకు విశేష స్పందన లభించడంతో బ్యాటు గుర్తు అభ్యర్థి గోవిందు కవిత గెలుపు కాయమంటున్న నర్సాప్పగూడా ప్రజావాణి.

## అంబేద్కర్ జీవితం స్పూర్తిదాయకం



గద్వాల డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల గద్వాల, వీరాపురం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో పాఠశాల ప్రిన్సిపల్ కే రాజు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్పూర్తి దాయకమన్నారు. అంబేద్కర్ జీవిత పర్యంతం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి శ్రీనివాసులు, శశిధర్, ప్రేమ్ కుమార్, బంగారు తేజ, విజయలక్ష్మి, భీమేష్, రాజేశ్వరి, శ్యామ్, శీను, నాగరాజు, రాజశేఖర్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ మండలంలో బడి బయట విద్యార్థుల సర్వే...

బోధన్, డిసెంబర్ 06 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర విద్యా సంచాలకుల, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు బోధన్ మండలంలో బడిబయట పిల్లల సర్వేను క్లస్టర్ రిసోర్స్ పర్సన్ల ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి నాగయ్య తెలిపారు. సర్వే కార్యక్రమం ద్వారా 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల బడి బయట ఉన్న విద్యార్థిని,విద్యార్థులను గుర్తించి, వారిని తప్పనిసరిగా పాఠశాలల్లో చేర్పించాలనే లక్ష్యంతో జనవరి 12, 2026 వరకు చేపడతామన్నారు. ఈ సందర్భంగా శనివారం సీఆర్పీ విజయ్ ఆధ్వర్యంలో పెంటఖుర్దూ కాంప్లెక్స్ పరిధిలోని భవానిపేట్ గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలను సర్వేను నిర్వహించడం జరిగిందన్నారు. అక్షయ అనే విద్యార్థిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించి సమీపంలోని సంగం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించడం జరిగిందని మండల విద్యాధికారి తెలిపారు. ఇది ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడంతో పాటు, ప్రతి బిడ్డకు విద్య అందించాలనే ప్రభుత్వ ఆశయానికి నిదర్శనమని ఆయన అన్నారు. బడిబయట పిల్లలు లేని మండలంగా బోధన్ మండలాన్ని తీర్చిద్దేందుకు సీఆర్పీలు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవానిపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కార్తీక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంఘం ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి చేస్తుంది.. చేసింది కేంద్ర ప్రభుత్వమే..

**కాంగ్రెస్ కి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదు**

**మహబూబ్ నగర్ ఎంపీ డి. కె.అరుణ**



గద్వాల డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర) : ఆరు గ్యారంటీలతో ప్రజలను నిండా మోసం చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలు చేసుకుంటుందని ఎంపీ డి.కె.అరుణ అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి జరిగింది అంటే.. కేవలం కేంద్రం నిధులతో తప్ప.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పైసా నిధులు రాలేదని తెలిపారు. గత ప్రభుత్వం సర్పంచ్ లతో పనులు చేయించి బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా ఆ బిల్లులు చెల్లించలేదు. ఇంకా అధికారుల చుట్టూ సర్పంచులు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా రూపాయి కూడా విడుదల చేయలేదు. స్వయాన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిధులు లేక లక్ష రూపాయల పనికూడా చేయలేక పోతున్నాం అంటున్నారు.

అందుకే గ్రామాల అభివృద్ధికి నిధులు ఇచ్చేది మోదీ సర్కార్.గ్రామాల్లో రోడ్ల గుంతలు పడి ఉన్న పట్టించుకోవడం లేదు.అభివృద్ధి కోసం అధికార పార్టీలోకి వెళ్ళామని ఎమ్మెల్యే అంటున్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం అధికార పార్టీకి వెళ్లారా..? సొంత ప్రయోజనాల కోసం వెళ్ళరా అనేది ప్రజలకు తెలుసు.గతంలో ఉన్నది అధికార పార్టీనే కదా.. చేసిన అభివృద్ధి ఏంటి.? మేము ప్రారంభించిన నెట్టెంపాడు, గట్టు లిఫ్ట్ లను రెండు టర్ములు అయిన పూర్తి చేయలేదు. గట్టు లిఫ్ట్ పూర్తి కావాలంటే ఇంకా ఆరునెలలు కావాలని అంటున్నారు. జూరాల ప్రాజెక్ట్ లో మెయింటనేన్స్ లేదు. జూరాల ప్రాజెక్ట్ ను కాపాడాలంటే సమాంతరంగా సేఫ్టీ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.ఇటీవల వచ్చిన వరదలకు జూరాల ప్రాజెక్ట్ గేట్లు మొరాయించడం, పగుళ్లు వచ్చాయని వార్తలు వచ్చాయి. వెంటనే ప్రాజెక్ట్ సేఫ్టీ కోసం ఇరిగేషన్ బ్రిడ్జి కట్టకుండా. ఆర్ అండ్ బి బ్రిడ్జి గా మార్చారు. ఎవరి ప్రయోజనాల కోసం మారుస్తున్నారు. రేవుల పల్లె వద్ద వెంటనే ప్రాజెక్ట్ సేఫ్టీ బ్రిడ్జి కట్టాలి. ప్రాజెక్ట్ సేఫ్టీ కోసం బ్రిడ్జి ఎక్కడ కట్టాలో అక్కడ కట్టండి. అందుకు నిపుణుల కమిటీ వేయండి. ప్రాజెక్ట్ సేఫ్టీ కోసం కడుతున్న బ్రిడ్జి, లేక ట్రాన్స్పోర్ట్ కోసం కడుతున్న బ్రిడ్జి ఆ చెప్పాలి. జూరాల ప్రాజెక్టు కు భవిష్యత్ లో నష్టం జరిగితే పూర్తి బాధ్యత సీఎం వహించాల్సి ఉంటుంది. జూరాల ప్రాజెక్ట్ సేఫ్టీ బ్రిడ్జి వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్నీ విజ్ఞప్తి చేస్తున్నాను. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ మద్దతుదారులను గెలిపిస్తే ఆయా గ్రామాల అభివృద్ధికి సాయశక్తుల ప్రయత్నం చేస్తాను. కేంద్రం నుంచి నిధులు తీసుకువస్తానని తెలిపారు. గ్రామాల అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం. నరేంద్ర మోదీ నాయకత్వంలోనే సాధ్యంకేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయలేదు. పెన్షన్ పెంచలేదు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ఎలక్ట్రికల్ స్కూటీలు, మహిళలకు చేయూత 2500 ఇవ్వలేదు.తులం బంగారం ఏది అమలు చేయలేదు. 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యం తో ప్రధాని నరేంద్ర మోదీ పని చేస్తున్నారు. ప్రజలు బీజేపీకి మద్దతు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైంది. తెలంగాణలో భవిష్యత్ లో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజానీకం, యువత కోరుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థులు శివారెడ్డి, రాజగోపాల్, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత, మధు గౌడ్, తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ వర్ధంతికి ఘన నివాళులు

## -కార్పొరేటర్ గీతా ప్రవీణ్



ఉప్పల్, డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర): చిల్కానగర్ డివిజన్‌లో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు. అంబేద్కర్ అంటరానితనం, వివక్షలపై నిరంతరం పోరాడి, దళిత–బహుజన వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు అని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొండ్ర రాములు, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్ రెడ్డి, జగన్, శేఖర్, బలరాం, శ్రీనివాస్, సుందర్, రవీందర్ గౌడ్, మహమూద్ పాల్గొన్నారు.

# ఆటో జేఏసీ రాష్ట్ర సభను జయప్రదం చేయాలి



బోధన్, డిసెంబర్ 06 (విజన్ ఆంధ్ర) : ఆటో జేఏసీ రాష్ట్ర సభను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ప్రాంగణంలో గల ఆటో స్టాండ్ వద్ద కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు ఆటో సంక్షేమ బోర్డు, నెలకు 12,000 రూపాయలు తదితర హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ వర్ని మండలంలో ఈ నెల 9న ఆటో జేఏసీ రాష్ట్ర మహాసభను ఏర్పాటు చేశామని తెలిపారు. స్థానిక ఎన్నికల కంటే ముందే ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రషీద్, బాబరా?న్, హైమద్, ముజ్జు ఖాన్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# చెంగిచెర్ల లో ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి

## పాల్గోన్న మాజీకార్పోరేటర్లు, నాయకులుజి

బోడుప్పల్,డిసెంబర్ 06(విజన్ ఆంధ్ర) : సామాజిక విప్లవ మహోపాధ్యాయుడు అంబేడ్కర్ అని మాజీ కార్పోరేటర్ కొత్త చందర్ గౌడ్ అన్నారు.శనివారం బోడుప్పల్ సర్కిల్ చెనిగచెర్ల చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అంబేడ్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్,మాజీ కోఆప్షన్స్ సభ్యులు రంగా బ్రహ్మన్న గౌడ్, నాయకులు కుర్రి శివశంకర్,మేకల యాదగిరి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొత్త శుశాంత్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుర్రి మహేష్,గాంధీ భవన్ సోషల్ మీడియా కన్వీనర్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

**ఫీర్జాదిగూడ సర్కిల్ :**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆయన మహనీయ సేవలను స్మరించుకుంటూ పీర్జాదిగూడ



మున్సిపల్ అధ్యక్షులు తుంగతుర్తి రవి గారు గణేష్ నగర్ కాలనీ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు రూపకల్పన చేసిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుని హక్కులకు భద్రతనిచ్చే గొప్ప పత్రం. ఆయన చూపిన సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలు దేశ అభివృద్ధికి దారిదిశలు. అంబేద్కర్ గారి స్ఫూర్తితో సామాజిక న్యాయం సాధనకు మనం కట్టుబడి ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంగన్న గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్,జగన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల చర్యలు

## గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి పై అవగాహన

## వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం

వేములవాడ రూరల్ డిసెంబర్ 06 (విజన్ ఆంధ్ర). గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు శాంతి యుత వాతావరణం లో ఓటు హక్కు ని వినియోగించుకోవాలి అని వేములవాడ రూరల్ ఎస్ ఐ మండలం లోని 17 గ్రామాలలో తిరుగుతూ ప్రజల కు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి విభేదాలు సృష్టించవద్దు అని ఎలాంటి ప్రలోభాలకు లొంగవదద్దు అని ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు ప్రతి ఓటరు నియమావళిని తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాటించవలసిన నిబంధనలు, ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల పేరుతో గ్రామాల్లో వర్గాలు లేదా విభేదాలు సృష్టించడం పూర్తిగా చట్ట విరుద్ధం.సామరస్య వాతావరణాన్ని కాపాడాలి.ఓటర్లు మద్యం, నగదు, ఉచితాల పంపిణీ లాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఉండాలి అని కోరారు.ఇటువంటి పంపిణీకి పాల్పడే వారిపై, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా ఎన్నికల సందర్భంలో విద్వేష పూరిత పోస్టులు లేదా అభ్యంతరకర కంటెంట్‌ను షేర్ చేస్తే,





వారిపై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నిష్పక్షపాతంగా, భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ ఐ మండల ప్రజలకు పిలుపునిచ్చారు.ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనవసరం గా కేసు లు చేసుకొని భవిష్యత్తులో ఇబ్బంది పడకూడదు అని సూచించారు.

# పాలకుడిగా కాదు - మీ సేవకుడిగా పనిచేస్తా

నందిగామ:డిసెంబర్ 06(విజన్ ఆంధ్ర న్యూస్): పాలకుడిగా కాదు – మీ సేవకుడిగా చేగూర్ ప్రజానీకానికి పనిచేస్తానని,మాజీ ప్రజాప్రతినిధుల అండతో,కత్తెర గుర్తుతో ప్రచారంలో దూసుకుపోతున్న చేగూర్ బీఆర్ఎస్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్. గెలుపు దిశగా ఇంటింటికీ వెళ్లి ముమ్మరంగా ప్రచారం చేసన్తా ఓట్లు అభ్యర్థిస్తున్నారు.స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం హోరెత్తింది. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బంటారం మల్లేష్ గౌడ్ తన గెలుపును ఖాయం చేసుకునే దిశగా ఇంటింటి ప్రచారాన్ని ఉధృతం చేశారు.ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి బంటారం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ నేను అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజలందరికీ పనిచేస్తానని,ఆయన తన ఎన్నికల గుర్తు అయిన కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. బంటారం మల్లేష్ గౌడ్‌కు చేగూర్ రాజకీయాలలో ప్రజాదరణ పొంది ఉన్న రాజకీయ కుటుంబం అండగా ఉండటంతో చేగూర్ రాజకీయాల్లో బంటారం మల్లేష్ గౌడ్‌కు బలం బలగం చేకూరింది. మాజీ సర్పంచ్

**- కత్తెర గుర్తుతో ప్రచారంలోదూసుకుపోతున్న చేగూర్ బీఆర్ఎస్ అభ్యర్థి బంటారం మల్లేష్**

**- మాజీ ప్రజాప్రతినిధుల అండతో ప్రచారంలో ముందుకు**

**- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న బంటారం మల్లేష్ గౌడ్**

**- గెలుపు దిశగా ముమ్మరంగా ప్రచారం**

మామిళ్ల పండయ్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విట్టల్, మాజీ సర్పంచ్ మామిళ్ల సంతోష వంటి జనం మెచ్చిన నాయకులు ఆయనకు మద్దతుగా నిలిచి ప్రచారంలో పాల్గొన్నారు.వారు చేసిన గ్రామ అభివృద్ధే నాకు శ్రీరామరక్ష” అని మల్లేష్ పేర్కొన్నారు. సర్పంచ్ గా తాను గెలుపొందితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అభివృద్ధిని ఆదర్శంగా తీసుకుని చేగూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానాని అన్నారు. ఇప్పటికే మండలంలోనే చేగూర్ గ్రామం ఆదర్శ గ్రామంగా నెంబర్ వన్ స్థానంలో ఉందని,ఆ స్థానాన్ని మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని ఆయన ఓటర్లకు భరోసా ఇచ్చారు.




మీ ఆశీర్వాదం నాపై ఉండాలని ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు కాంగ్రెస్ శ్రేణులు ఈ ఇంటింటి ప్రచారంలో పాల్గొని,కత్తెర గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో మంగలి చంద్రమౌళి,రవి, సోలిపేట శేఖర్,ఎర్రోల నర్సింహ,జంగయ్య, బాబ్లు, కొలన్ రమేష్,పబ్బే శేఖర్,బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ 69వ వర్ధంతికి నివాళులర్పించిన నాయకులు

బాన్సువాడ డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం నివాళులు అర్పించిన నాయకులు. బాన్సువాడ పట్టణం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, పూజ్యులు డా. బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భం గా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిధులు, డా. బి ఆర్ అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో భక్తుల జీవితం ఆనందమయం కావాలి

### -ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



కొంపల్లి, డిసెంబర్ 6: (విజన్ ఆంధ్ర) : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గజానన అపార్ట్‌మెంట్స్‌లో విజ్ఞాన భక్తి సారాన్ని ప్రతిబింబిస్తూ నిర్వహించిన అయ్యప్ప మహపడిపూజ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, "ఇంద్రియ నియంత్రణతో, నిష్ఠతో, శ్రద్ధతో ఆచరించే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనది అన్నారు. మండల రోజులపాటు కఠినంగా పాటించే ఈ దీక్ష భక్తులను ఆత్మశ్రద్ధ, ధర్మనిష్ఠ వైపు నడిపిస్తుంది. అయ్యప్ప స్వామి కృపతో ప్రతి భక్తుని జీవితంలో వెలుగు నిండాలి అన్ని తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చింతల దేవేందర్ యాదవ్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తుల కోలాహలం, హారతుల సందడి, స్వామి శరణాల నినాదాలతో కార్యక్రమ స్థలం భక్తిరసపూరితంగా మారింది.

### సాయిశ్వర చారి మృతదేహం వద్ద నివాళులర్పించిన బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్

వేములవాడ టౌన్ డిసెంబర్ 06 (విజన్ ఆంధ్ర) : సాయిశ్వర చారి నివాళి తెలియజేసిన తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ సాయిశ్వర చారికి వాళ్ళ కుటుంబ సభ్యులను కలిసి వారికి మనోధైర్యం ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు అధైర్య పడద్దని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వెంట ఉంటదని హామీ ఇచ్చామని తెలియజేశారు. క్షణికావేశంలో బీసీలు ఎవరు కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని పోరాటాల ద్వారానే రిజర్వేషన్లు సాధించుకుంటామని. ఆత్మబలిదానాలు చేసుకోవద్దు అని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే ఆ కుటుంబ సభ్యులను ఆదుకొని సాయిశ్వర్ చారి వాళ్ళ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఒక కోటి రూపాయల ప్రకటించాలని కోరారు.

# రామంతపూర్ డివిజన్‌లో సిసి రోడ్ల పనులు ప్రారంభం। కార్పొరేటర్ బండారు శ్రీవాణి

ఉప్పల్ , డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర): రామంతపూర్డి విజన్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు కామాక్షిపురం రోడ్ నం. 7, ఎండోమెంట్ కాలనీ, ఆర్టీసీ కాలనీ లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి.ఈ. నాగమణి, ఏఈ మౌనిక, వర్క్ ఇన్స్పెక్టర్ మహేంద్ర, బండారు వెంకట్రావు పసుల ప్రభాకర్ రెడ్డి, చింతోజు శ్రీనివాసాచారి, ప్రహల్లాద్, కందకట్ల దయానంద రెడ్డి, సంకూరి కుమారస్వామి, కల్మకల్లా లింగం, తమ్మలి రవి, దుర్గేష్, నాసు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ నివాసంలో అయప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా

హైదరాబాద్, డిసెంబర్06(విజన్ ఆంధ్ర) : మన్సూరాబాద్ మధుర నగర్ కాలనీలో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ గురుస్వామి నివాసంలో నిన్న రాత్రి ఆయన జన్మదినోత్సవం సందర్భంగా అయప్ప మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. బచ్చు విశ్వనాద్ గుప్తా గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా పడిపూజకు వందలాదిమంది అయ్యప్ప స్వాములు, భక్తులు, అలాగే చుట్టుపక్కల కాలనీల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై భక్తి పరవశంతో పాల్గొన్నారు.

కన్నుల పండుగగా జరిగిన ఈ మహోత్సవంలో అంబర్‌పేట్ విజయేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో భజనలు, పల్లకి ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దివ్యంగా అలంకరించిన పల్లకితో స్వాములు చేసిన ఊరేగింపు కాలనీ అంతటా ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అలంకరించింది.

ఈ సందర్భంగా మాట్లాడిన కనకాల శ్యామ్ కురుమ గురుస్వామి, "ప్రతి ఒక్కరి జీవనం ఎంత బిజీగా ఉన్నా కూడా రోజులో కొంత సమయం ఆధ్యాత్మికతకు కేటాయిస్తే మనసుకు ప్రశాంతి, కుటుంబానికి సుఖసంతోషాలు కలుగుతాయి" అని పేర్కొన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారు, ఇతర రాష్ట్ర నాయకులు, గురుస్వాములు



సూర్యప్రకాశ్, మల్లేష్, మాలిగ లింగం, హరీష్, రఘు యాదవ్, శశిధర్ రెడ్డి, నరేష్ ప్రజాపతి, హయత్‌నగర్ శీను, సత్యనారాయణ, దెందే ఆనంద్, జానకిరామ్, బాబు, శ్రీధర్ గురుస్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

గద్వాల డిసెంబర్ 6(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల కేటి దొడ్డి మండల గువ్వలదిన్నె గ్రామంలో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్బంగా సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ఈరోజు ఎన్నికలు జరుగుతున్నాయని, రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు,చట్టాల వల్ల భారతదేశఅభివృద్ధికి పునాదిగా నిలబెడుతుందని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆలోచన విధానాలను కొనసా గించినప్పుడే అంబేద్కర్ కు మనమిచ్చే ఘనమైననివాళులు అని అన్నారు. గ్రామంలోని ప్రజలంతా కుల మతాలకు అతీ తంగా కలిసిమెలిసి అన్నదమ్ముల వలె ఉంటూ అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేటీ దొడ్డి మండల ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జి గువ్వలదిన్నె జంబయ్య మాదిగ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, గువ్వలదిన్నె గ్రామ అధ్యక్షులు మాషప్ప,సి నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమంతు, నరసింహులు, మహాదేవ్,సి వీరేష్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహేబ్ అంబేద్కర్

### ఫెడరేషన్ చైర్మన్ డా"రాపోలు రాములు

### ఘనంగా ఫెడరేషన్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

బోడుప్పల్,డిసెంబర్ 06(విజన్ ఆంధ్ర) : అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా,సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహాక్రాంతికారిగా అంబేద్కర్ సేవలను ఫెడరేషన్ చైర్మన్ డా"రాపోలు రాములు కొనియాడారు. శనివారం బోడుప్పల్ సర్కిల్ లోని ఫెడరేషన్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాపోలు రాములు ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంటరానితనం, అవమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల




మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడు అబ్రహం లింకన్,ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి,ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా అనంతుల ప్రశాంత్ జన్మదిన వేడుకలు

సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో శనివారం రోజు అభిమానుల సమక్షంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న అనంతుల ప్రశాంత్. అనునిత్యం ప్రజలకు అండగా ఉంటూ ప్రజల మంచి చెడు చూసుకునే అనంతుల ప్రశాంత్ సిద్దిపేట జిల్లా లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు, ఈ సందర్భంగా అనంతుల ప్రశాంత్ అభిమానులు, బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా నాయకుడు ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అనంతుల ప్రశాంత్ కొండపాక మండల ప్రజల ఆశాకిరణం అని అందరి కష్టసుఖాల్లో పాల్గొంటారని, పదవి ఉన్నా లేకున్నా అందరికి అందుబాటులో ఉ ంటూ, ప్రజా సంక్షేమ మే ధ్యేయంగా ముందుకు సాగుతున్న అనంతుల ప్రశాంత్ వారి స్వగృహంలో వైభవంగా తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగిందని వారికి వారి కుటుంబానికి ముక్కోటి దేవతల అనుగ్రహం ఉండాలని, కోరుకుంటూ నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనంతుల ప్రశాంత్ కుటుంబ సభ్యులు,వారి అభిమానులు తదితరులుహాపాల్గొన్నారు

## బంగారుపాళ్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

బంగారుపాళ్యం, డిశంబర్ 06 ( విజన్ ఆంధ్ర) : డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండల కేంద్రం నందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్! ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, రాష్ట్ర పాల ఏకరి సంఘం అధ్యక్షులు ఎం.బి. కుమార్ రాజా, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి సర్దార్, రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, వైస్ సర్పంచ్ కామరాజు, సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి, థామస్, సింగిల్ విండో మాజీ చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి,జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు, నియోజకవర్గం సోషియల్ మీడియా అధ్యక్షులు రెడ్డప్ప, మండల యువత అధ్యక్షుడు గజేంద్ర, బిసి సెల్ అధ్యక్షులు మోగిలీశ్వర్, మాజీ అధ్యక్షుడు జగదీష్, విజయ్, బాలాజీ, రఘు, అశోక్ రెడ్డి, దేవా, కిరణ్, తదితర నాయకులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

బంగారుపాళ్యం, డిశంబర్ 06 ( విజన్ ఆంధ్ర) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా
కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని
ఈ రోజు శనివారం చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం రాజా వీధి నందు పాల్గొన్న డాక్టర్ సునీల్ కుమార్! ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, రాష్ట్ర పాల ఏకరి సంఘం విభాగం అధ్యక్షులు ఎం బి కుమార్ రాజా, స్థానిక సర్పంచ్ ఎం బి ఉమాదేవి క్రిష్ణమూర్తి, వైస్ సర్పంచ్ కామరాజు, మాజీ సింగిల్ విండో చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి, రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి సర్దార్, సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి, థామస్,
జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందస్వామి, జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు, నియోజకవర్గం సోషియల్ మీడియా అధ్యక్షులు రెడ్డప్ప, మండల యువత అధ్యక్షుడు గజేంద్ర, మండల బిసి సెల్ అధ్యక్షులు మోగిలీశ్వర్, మహేంద్ర, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షాకీర్, జగదీష్, రఘు, సుమంత్ రెడ్డి, ముబారక్, ఖాధర్, జగదీష్, బాలాజీ, దేవా, కార్తిక్, షల్మాన్, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీకి తలదన్ని బీఆర్ఎస్ లో చేరిన పతని అశోక్

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్ జిల్లా తల మడుగు మండలంలోని కుచులపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పతని అశోక్ అధికార పార్టీని తలదన్ని శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన ప్రయోజనం కనిపించలేదని బోథ్ నియోజకవర్గ ఊసు కూడా ఎత్తలేదని, బిజెపి కాంగ్రెస్ దోస్తీ కొరకే ఆదిలాబాద్ లో సభ పెట్టినట్టు ఉందన్నారు. అందుకే ఈరోజు ఒంటరిగా పోరాడుతున్న బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందన్నారు.





## రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పిఓ లకు ... ర్యాండమైజేషన్

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం స్థానిక శనివారం జడ్పీ సమావేశ మందిరంలో రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులకు మండలాల అలాట్మెంట్ కు రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా. పాల్గొన్న ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. వెంకన్న, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా శిక్షణ నోడల్ అధికారి మనోహర్, డీపీఓ రమేష్, డిఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, అధికారులు, తదితరులు.



# కలెక్టర్ జర దేకో!



కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 6 (విజన్ఆంధ్ర) : దోమకొండ తాలూకాలో ఆర్టీసీ బస్సులతో ఇబ్బందులతో విద్యార్థులకు విద్యకు దూరం, నిరుద్యోగులకు, ఉపాధి గోస, గ్రామపంచాయతీగా అవార్డు పొందిన కు గ్రామం తాలూకా దోమకొండలోని (గొట్టుముక్కల) సీతారాంపూర్, బస్సు లేక విద్యార్థులు చదువులు మధ్యలే మానసి పరిస్థితిలకు ఉందని గతంలో గ్రామానికి చెందిన పాత్రికేయులు అప్పటి కలెక్టర్ డాక్టర్ ఎన్ సత్యనారాయణకు, ఆర్టీసీ డిపో కు పత్రిక ముఖంగా సమాచారం ఇవ్వగా, కలెక్టర్ ఆదేశాల మేరకు కామారెడ్డి, దోమకొండ, గొట్టుముక్కల, సంగమేశ్వర్, కాచాపూర్, పెద్ద మల్లారెడ్డి, కంచర్ల వరకు ఆర్టీసి బస్సు నడిచింది, ఆదివారం వస్తే ఆర్టీసీకి సెలవు అని సిబ్బంది సమాచారం, అప్పటి ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వం విప్ గంప గోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లగా డివియం, ఆర్టీసీ డిఎం జిల్లా స్థాయి ఉన్నత అదికారులతో మాట్లాడి గ్రామానికి ఏ రోజు కూడా బస్సులు ఆపకూడదని పాత్రికేయుల సమక్షంలో ఆదేశాలు జారీ చేశారు. అప్పటినుండి నిరంతరంగా ఆర్టీసీ బస్సు నడిచింది, మొన్న కురిసిన వర్షాల కారణంగా కుంటి సాకుతో బస్సు ను నడపలేమని ఆ గ్రామానికి చెందిన పాత్రికేయులు ఆర్టీసీ సిబ్బందిని సంప్రదించగా రోడ్డు బాగాలేదు నడపడం కుదరదు అని తెలిపారు. ఇదే విషయంపై రోడ్లు భవనాల శాఖ ఈఈ మోహన్ ను వివరణ కోరగా అక్కడ మొరం కొరత ఉ ందన్నారు. డి ఈని ఈ విషయంపై ప్రశ్నించగా ఆ విషయమే నాకు తెలియదని సమాధానం ఇచ్చారు. ఆ గ్రామానికి చెందిన పాత్రికేయులు రోడ్లు భవనాల శాఖ ఈఈ మోహన్ ను ప్రత్యక్షంగా కలిసి కలెక్టర్లకు మీరు మీ శాఖా మి సిబ్బంది తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని ప్రశ్నించగా ఆయన కనబడుతూ, దోమకొండ ఎమ్మార్వో, మండల స్థాయి అధికారులు చెప్పిన సమాధానం కలెక్టర్ కు చెప్పానని చెప్పడంతో ఈఈ మోహన్ ముందు దోమకొండ మండల స్థాయి అధికారులకు ఫోన్ చేసి మాట్లాడగా అదేం లేదు తొందర్లోనే రోడ్డు మనమత్తులు పూర్తిచేస్తామని చెప్పడం జిల్లా అధికారి డి ఈ, ఏఈ అధికారులకు పాత్రికేలా ముందు రోడ్డు బాగు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గొట్టుముక్కల వరకు రహదారి పూర్తిగా రవణకు అందుబాటులోకి వచ్చింది అయినా ఇప్పటికీ కామారెడ్డి నుండి బిక్కనూరు మండలం పెద్దమందరెడ్డికి దోమకొండ మీదుగా రెండు బస్సులు నడుస్తుండగా ఒక బస్సును దోమకొండ వయా సీతారాంపూర్, సంగమేశ్వరం మీదగా నడపాలని గతంలో ఉన్న ఆర్టీసీ సిబ్బంది ఆదేశాలను ప్రస్తుతం ఉన్న సిబ్బంది తుంగలు తొక్కుతున్నారని ఇట్లాంటి అధికారులు ప్రభుత్వానికి చెడు పేరు తేవడానికి ప్రజల ఆరోపిస్తున్నారు, ప్రభుత్వ అడ్వైజర్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి, ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్ధన్, సిపిఐ, సిపిఎం ఇతర పార్టీ నాయకులు పలుమార్లు సూచించిన అది, కాంంల నిద్రావస్థలో (గొట్టుముక్కల) సీతారాంపూర్ కు బస్సు నడపక పోవడంతో విద్యార్థులు విద్యకు దూరం, నిరుద్యోగులు ఉపాధి కోల్పోవడం, మహిళలు సౌకర్యం లేక నడిచిపోవడం, ఊరికి పిల్లని ఇవ్వాలంటేనే జంకుతున్న సంబంధాలు కోల్పోతున్న, అమ్మాయిని తీసుకెళ్లాలంటే ఉన్నత సంబంధాలు కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రతిపక్ష నాయకులు (గోటిముక్కుల) సీతారాంపూర్ గ్రామం నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తేనే, అటెండర్ నుండి ఐఏఎస్ వరకు, వార్డ్ మెంబర్ నుండి ముఖ్యమంత్రి వరకు నాయకత్వ లక్షణాలు గల యువత అనేకమంది గ్రామంలో ఉన్నప్పటికీ వారి ఆశలపై నీళ్లు చల్లుతున్న వైనం నెలకొంది. గ్రామంలో ఆర్టీసీ బస్సు లేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆర్టీసీపై చర్యలకు సిద్ధమవుతామని యువత గుసగుసలు వినిపిస్తున్నాయి, ప్రభుత్వ నిధులను అధికారులు దుర్వినీ చేయడంపై ఏమిటని మా గ్రామం కామారెడ్డి జిల్లా లో ఉందని, దోమకొండ మండలానికి కుత వెటు దూరంలో ఉన్న బస్సు సౌకర్యం లేక మా గ్రామానికి అనేక అసౌకర్యాలు కలుగుతున్నాయని గ్రామస్తులు, యువత, వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మా గ్రామపై జిల్లా కలెక్టర్, ఆర్టీసీ డివియం, ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# సర్పంచ్ గా గెలిపించండి-సేవ చేసుకునే భాగ్యం కల్పించండి

## - చేగూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి మంకల శ్రీశైలం

## - బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని చేగూర్ లో ముమ్మర ప్రచారం



నందిగామ:డిసెంబర్ 06(విజన్ ఆంధ్ర న్యూస్): అవకాశం కల్పించండి - సేవ చేసుకునే భాగ్యం కల్పించండని,బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే చేగూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్ని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మంకల శ్రీశైలం ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.స్థానిక సర్పంచ్ ఎన్నికల సమరంలో భాగంగా శనివారం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మంకల శ్రీశైలం గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే చేగూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని,గ్రామ అభివృద్ధి చేస్తానని,గ్రామంలో సమస్యలైనా విద్యుత్ దీపాలు,సిసి రోడ్లు,తదితర సమస్యలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు. బ్యాటు గుర్తుకు ఓటు వేసి గ్రామ సర్పంచిగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# వ్యవసాయ కళాశాలలో మహా పరినివారన్ దినోత్సవం..



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 06,(విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని తెలంగాణ వ్యవసాయం విశ్వ విద్యాలయం అధీనం లో ఉన్నటూ వంటి వ్యవసాయ కళాశాలలో మహా పరిణివరన్ దినోత్సవ ని ఘనంగా నిర్వహించరు ఈ కార్యక్రమనికి ముఖ్య అతితులుగా గా కళాశాల అసోసియేట్ డీన్ డా ఎం వై.ప్రవీణ్ కుమార్ హాజరై డా. అంబేద్కర్ భారత సమాజంలో అతి దిగువ వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానుభావులు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే మానవతా విలువలను ప్రజల్లో నాటడానికి ఆయన కృషి అపారమైనది. ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత సమగ్ర రాజ్యాంగాలలో ఒకటి. ప్రతి వ్యక్తి సమాన హక్కులతో జీవించడానికి మార్గం చూపింది.

అంబేద్కర్ ఆలోచనల్లో "శ్రమ జీవుల ఎదుగుదల", "విద్య అందరికీ", "సమాజంలో అసమానతలను పూర్తిగా తొలగించడం" వంటి భావాలు ప్రధానంగా కనిపిస్తాయి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు డాఎం మంజులత, డాఎం జి. అనిత, డా ఎం సుధాన్ను సుధాకర్ కస్బె, డాఎం యం. సునీల్ కుమార్, డా ఎం జి.అనీల్ కుమార్, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ బద్దంగా నడుచుకుంటాం కాంగ్రెస్ నాయకులు

## - ప్రమామణం చేసిన నాయకులు.



విజన్ ఆంధ్ర నర్సాపూర్ టౌన్: నేడు నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో చిల్డ్రన్ పార్క్ వద్ద భారత రాజ్యంగా నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి.

ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ సూచన మేరకు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాలను అనుసరించి అంబేద్కర్ గారి విగ్రహం వద్ద రాజ్యాంగ పీఠికను సామూహికంగ చదివి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రమాణం చేసినారు. "అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగమే ప్రతి భారత పౌరుడికి హక్కులు, గౌరవం, అవకాశాలు కల్పించింది. సామాజిక సమానత్వం కోసం ఆయన జీవితాంతం పోరాడిన ధైర్యసాహసాలు సర్వదా స్ఫూర్తిదాయకం" అన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షులు మల్లేశం, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, రాజశేఖర్ గౌడ్, సుధీర్ గౌడ్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# మల్లాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద పన్నాల దేవేందర్ రెడ్డి నివాళులు

ఉప్పల్, డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చూపిన సమానత్వ సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు.

కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు కర్రె శంకర్, మెండ రఘువరన్, పర్ణటి నరేందర్, పీజీ సుదర్శన్, హనుమండ్ల విజయం, పర్ణటి ప్రసాద్, జితేందర్, పేగుడా నర్సింహా, తునికి నర్సింహా, తునికి సురేష్, తునికి బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే స్థానిక నాయకులు తిగుళ్ల శ్రీనివాస్, ఫైల్స్ ప్రవీణ్ కుమార్, శివ, శ్రీశైలం పాల్గొని అంబేద్కర్ సేవలను స్మరించారు.




# సిపిఐటియు ఐదవ రాష్ట్ర మహాసభలకు శుభారంభం

## రేపటి నుంచి మెదక్ లో మహాసభలు

## - కార్మిక హక్కుల కోసం కట్టుబడి పోరాట సంకల్పం




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6: (విజన్ ఆంధ్ర)బీ రేపటి నుంచి మెదక్ పట్టణంలో జరగబోయే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కుత్బుల్లాపూర్ మండల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శాపూర్ నగర్ సిఐటియు కార్యాలయం వద్ద మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్, జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య తదితరులు మాట్లాడుతూఈనెల 7 నుండి 9 వరకు మెదక్ పట్టణంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 7వ తేదీ మధ్యాహ్నం జరిగే బహిరంగ సభలో సిఐటియు కేంద్ర, రాష్ట్ర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని వారు పేర్కొన్నారు. నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో గత కొంతకాలంగా జరిగిన కార్మిక ఉద్యమాలు, పోరాటాలను సమీక్షించుకుని రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోయే నాలుగు లేబర్ కోడ్‌లకు తీవ్రంగా వ్యతిరేకంగా పోరాడనున్నట్లు ప్రకటించారు. అంతేకాదుజీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాల రద్దు, ఈఎస్ఐ%-%పీఎఫ్ అమలు, కనీస వేతనాల అమలు, వలస కార్మిక చట్టం పటిష్ట అమలు, అసంఘటిత రంగ హమాలీలు, ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులకు సామాజిక భద్రత, 60 ఏళ్లు దాటి పనిచేస్తున్న కార్మికులకు కనీసం ?10,000 పెన్షన్, కోసం పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులు మధు, కనకయ్య, యాదవ్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు..

గోదావరిఖని డిసెంబర్-06(విజన్ ఆంధ్ర) భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా రామగుండంలో ఘన నివాళులు అర్పించారు.

స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం సమీపంలోని "టీ" జంక్షన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం కార్పోరేషన్ అధ్యక్షులు తాళ్లపెల్లి యుగేందర్ ఆధ్వర్యంలో పూలమాలలు సమర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై, అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేడ్కర్ చేసిన సేవలను స్మరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎస్సీ వర్గీకరణ బిల్లులో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్రను గుర్తు చేశారు. రామగుండంలో 1ఐ800 మెగావాట్ల విద్యుత్ కేంద్ర స్థాపనకు కేబినెట్ ఆమోదం లభించిందని, త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. అలాగే 3ఐ800 మెగావాట్ల అదనపు విద్యుత్ యూనిట్ల పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని, దీతో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. దేశవ్యాప్తంగా అవసరమైన విద్యుత్తులో 25 శాతం వరకు రామగుండం నుంచే ఉత్పత్తి చేసే స్థాయికి చేరుకుంటామని చెప్పారు.

రామగుండం నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, త్వరలోనే నవ నిర్మాణం దిశగా పెద్ద మార్పులు కనిపిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, బొంతల రాజేష్, మహంకాళి స్వామి,తిప్పారపు శ్రీనివాస్,గట్ల రమేష్, పాతపెల్లి ఎల్లయ్య,బాలరాజ్ కుమార్, మడిపెల్లి మల్లేష్,దాసరి ఉమా సాంబమూర్తి, గంగ శ్రీనివాస్,అంబేడ్కర్ సంఘం నాయకులతో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, బస్టాండ్ ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు...

## సర్పంచ్ గా గెలిపిస్తే పాలకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తా

- నా జీవితం ప్రజలకు అంకితం
- ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టండి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముడవత్ సునీత సుఖ్యా నాయక్
- మేకగూడా గ్రామంలో జోరందుకున్న ముడవత్ సునీత సుఖ్యా నాయక్ ప్రచారం



నందిగామ:డిసెంబర్ 06(విజన్ ఆంధ్ర న్యూస్): ప్రజలే నా బలం.. బలగమని.. సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత మన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశీస్సులతో మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాని.. మీరు ఆదరించి ఆశీర్వదించి ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని మేకగూడా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ముడవత్ సునీత సుఖ్యా నాయక్ ఓటర్లను అభ్యర్థిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపిస్తే పాలకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తానాని,నా జీవితం ప్రజల సేవకు అంకితంగా ప ఇచ్చేస్తానని,ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి అభివృద్ధికి పట్టం కట్టండని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముడవత్ సునీత సుఖ్యా నాయక్ ఓటర్లను వేడుకున్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తా

- కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి.
- మీ నమ్మకాన్ని కట్టుబడి ఉంటా
- వెంకమ్మగూడా గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుండాల వేణుగోపాల్.



నందిగామ:డిసెంబర్ 06(విజన్ ఆంధ్ర న్యూస్): ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామభివృద్ధికి అంకిత భావంతో పనిచేస్తానాని,కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి మీ నమ్మకాన్ని కట్టుబడి ఉంటానాని వెంకమ్మగూడా గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుండాల వేణుగోపాల్ స్థానిక ఎన్నికల ప్రచారంలో ఓటర్లను వేడుకున్నారు.ఎన్నికల నేపథ్యంలో నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా గుండాల వేణుగోపాల్ కత్తెర గుర్తుతో బరిలో నిలిచారు.ఈ క్రమంలో వెంకమ్మగూడా గ్రామంలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గుండాల రాజేష్, మీనా, గుండాల వెంకటయ్య,భవాని,నిఖిత,గుండాల మోహన్, బాండ జయలక్ష్మి, గుండాల శోభారాణి, ముఖ్యనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి

### -అంబేద్కర్ విగ్రహం వద్ద నేతల నివాళులు



ఉప్పల్, డిసెంబర్ 6(విజన్ ఆంధ్ర):ఉప్పల్ మండల నాచారం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఏర్పుల నర్సింగరావు ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం నాచారం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగింది.

ఈ కార్యక్రమంలో బీజేపీ అర్బన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నరసింహారావు,గౌడల్లి రామకృష్ణ, ఏర్పుల చిన్న, ఊట్కూరి కుమార్ గౌడ్, దర్శన్ గౌడ్, మామిగల సంతోష్ రెడ్డి, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి, ఏళ్ల సంతోష్, మాదిగ రమేష్, యోగేష్, రామకృష్ణ రెడ్డి, వంశీ, నరేష్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు.

## సమీకరించు, బోధించు, పోరాడు అనే నినాదమే నాకు స్ఫూర్తినిచ్చింది

- తాళ్ళ రవిందర్

**అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ**

**అంబేద్కర్ ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి.**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 06, (విజన్ ఆంధ్ర) ప్రతినిధి,డిసెన్బడీ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ మహాపరినిర్వాణ్ దివస్ (వర్ధంతి) సందర్భంగా ఆయనకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున ఘన నివాళులు అర్పించారు. టీఆర్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళ రవిందర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు ఆయన ఒక శక్తి అని అంటరానితనం, కుల వివక్షతో నిండిన సమాజంలో జన్మించి, అత్యున్నత విద్యను అభ్యసించి, యావత్ ప్రపంచానికే ఆదర్శప్రాయులుగా అంబేద్కర్ నిలిచారనీ, అలాగే సమీకరించు, బోధించు, పోరాడు అనే ఆయన నినాదం తరతరాలకు మార్గదర్శకం అయిందని, ఆయన మన దేశానికి అందించిన గొప్ప బహుమతి భారత రాజ్యాంగం అని ఆయన చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఆర్పీ జిల్లా నాయకులు ఆరేపల్లి సురేష్, గంజి సాయి, పొచ్చన్న, సుంకరి కిష్టన్న, రాజు, కన్స్యూమర్ రైట్స్ సభ్యులు ఆడెపు మధు పాల్గొన్నారు.

## జాతీయ ప్రసంగం యొక్క ఉపయోగాలు

### -డాక్టర్. సి. గోపాలకృష్ణమూర్తి




విజన్ ఆంధ్ర నర్సాపూర్ టౌన్ : నర్సాపూర్ లోని వైపర్ ఫార్మసీ కళాశాల లో జాతీయఉచ్చారణ, వ్యాకరణం, శైలి మరియు స్వరంలో అధికారిక ప్రసంగం యొక్క అధ్యయనం, అలాగే ప్రభావవంతమైన ప్రసంగం మరియు దాని రూపాల ఆలోచన మరియు అభ్యాసం . సంభాషణ ప్రతీకాత్మకమైనప్పటికీ, శబ్దాలు అంతిమమైనవి మరియు ఆకర్షణీయమైనవి అనే ఆలోచన నుండి ఇది ఉద్భవించింది. వైపర్ కళాశాల నందు శనివారం రోజున డాక్టర్ సి.గోపాలకృష్ణమూర్తి ఐపీఏ నేషనల్ ఎలక్యూషన కాంపిటీషన్ సెమీఫైనల్ సౌత్ జోన్ కార్యక్రమము నిర్వహించబడినది ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా డాక్టర్ సి గోపాలకృష్ణమూర్తి గారు (రిటైర్డ్ డ్రగ్ కంట్రోలర్ )మరియు టి.వి నారాయణ గారు (ప్రెసిడెంట్ షియర్ ఫార్మా ఫోరం) విచ్చేసినారు . ఈ కార్యక్రమము నందు సౌత్ ఇండియా లోనీ వివిధ రాష్ట్రాల నుంచి పలువురు విద్యార్థినీ విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమమునకు డాక్టర్ బి. మృణాళిని( బేసిక్ సైన్స్ ప్రొఫెసర్ %దీజతీఊ% ), పి. వెంకటేశ్వరులు (డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇండియా, సి డి ఎస్ సి ఓ), డాక్టర్ చంద్రయ్య గౌడుగు (ప్రొఫెసర్ ,నైపర్ )జడ్జిలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా వ్యవహరించిన డాక్టర్ సి గోపాలకృష్ణమూర్తి గారు విద్యార్థిని విద్యార్థులకు తరచుగా ఇటువంటి పోటీలలో పాల్గొని వాళ్ళ అనుభవమును పెంపొందించుకోమని సూచన ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోటీలలో గెలిచిన విద్యార్థినీ విద్యార్థినిలు 74వ ఇండియన్ ఫార్మసిటికల్ కాంగ్రెస్ నందు పాల్గొనుటకు అర్హతను సాధించారు . ఈ కార్యక్రమమునకు కన్వీనర్ గా ఐపిఏ %చీజుజ% డాక్టర్ ఏ .రమేష్ (వైపర్ ప్రిన్సిపాల్) గారు, ఐపీఏ నర్సాపూర్ లోకల్ బ్రాంచ్ ప్రెసిడెంట్ డాక్టర్ పి. రాజశేఖర్ గారు, కార్యనిర్వాహకురాలిగా డాక్టర్ సి .సౌజన్య మరియు అధ్యాపక బృందం బి. లక్ష్మీసత్య ,ఎం .స్వాతి మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అంతర్జాతీయ వేడుక

ఎనర్జీ, గ్రీన్ మొబిలిటీ, ఐటీ–సెమీకండక్టర్లు, హెల్త్, ఎడ్యుకేషన్, టూరిజం, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, వ్యవసాయం, పరిశ్రమలు, మహిళా వ్యాపారవేత్తల ప్రోత్సాహం, గిగ్ ఎకానమీ, సామాజిక సంక్షేమం, స్టార్టప్లు వంటి విభిన్న రంగాలపై చర్చలు ఉంటాయి.

వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, వరల్డ్ బ్యాంక్, ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్, యూనీసెఫ్ ప్రతినిధులతో పాటు TERI, BCG, Micron India, Hitachi Energy, O2 Power, Greenko, Apollo Hospitals, IIT Hyderabad, NASSCOM, Safran, DRDO, Skyroot, Dhruva Space, Amul, Laurus Labs, GMR, Tata Realty, Kotak Bank, Goldman Sachs, Blackstone, Deloitte, CapitaLand, Swiggy, AWS, RED.Health, PVR INOX, Sikhya Entertainment, Taj Hotels వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు.

పివి సింధు, అనిల్ కుంబ్లే, పుల్లెల గోపిచంద్, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా వంటి క్రీడా ప్రముఖులు '%ాశ్రీఎఎజూఱఎ +శీశ్రీసాబవర్%' సెషన్లో పాల్గొంటారు.

రాజమౌళి, రితేష్ దేశ్ముఖ్, సుకుమార్, గుణీత్ మోంగా, అనుపమా చోప్రా వంటి సినీ ప్రముఖులు '%జతీఌఅజవ జవతీబతీఎ –ాశీట్ ాశీషవతీ ఱ జుతీవతీఘఱఅఎవత్%' చర్చలో పాల్గొంటారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతో పాటు సదస్సుకు తరలివచ్చే ప్రతినిధులను సమన్వయం చేస్తున్నారు.

దావోస్లో ప్రతి ఏటా జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ను తలపించేలా అంతర్జాతీయ స్థాయిలో ఈ సదస్సు జరగాలని ముఖ్యమంత్రి స్వయంగా ఈ సదస్సు ఏర్పాట్లను నిరంతరం సమీక్షిస్తున్నారు. అధికారులతో ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించారు.

ఈ సదస్సు వేదికలో రెండో రోజున డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ను ఆవిష్కరిస్తుంది. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్ మ్యాప్ను ఈ డాక్యుమెంట్లో పొందుపరిచారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో అన్ని రంగాల్లో భవిష్యత్తు తెలంగాణ అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులు, టెక్నాలజీ భాగస్వామ్యాలు, నూతన ఆవిష్కరణల దిశగా సమగ్ర ప్రణాళికలను పొందుపరిచారు.

# బాబా సాహెబ్ ఆశయ సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి

## - బిఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ మర్పివనే యోగేష్



గాదిగూడ, డిసెంబర్ 06(విజన్ ఆంధ్ర):రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళి శనివారం గాదిగూడ మండల కేంద్రంలోని మేడిగూడ గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.అనంతరం మండల బిఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ మర్పివనే యోగేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ వైస్ ఎంపీపీ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,అసమానతలు లేని సమాజం కోసం చేసిన పోరాటం మరువలేదని పేర్కొన్నారు.బాబాసాహెబ్ ఆశయా సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడిగూడ మాజీ సర్పంచ్ కొడప శోభ ఆనందరావు ,జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ అనిల్ మోతేరావు,ఉత్తమ్ బన్సోడ,జంగు కుద్మేత,గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# పత్తేపురం ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



నేరేడుచర్ల డిసెంబర్ 6 విజన్ ఆంధ్ర : నేరేడుచర్ల మండలం పత్తేపురం గ్రామంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు ధార వెంకటేశ్వర్లు కిరణ్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహద్ సత్యాగ్రహం దళితులకు కూడా చెరువు నీటిని వాడుకునే హక్కు ఉండాలని మహద్ చెరువు వద్ద సత్యాగ్రహం చేశాడని ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాలను పరిశీలించి, భారతదేశానికి సరిపోయేలా గొప్ప రాజ్యాంగాన్ని రచించారని ఇందులో ప్రాథమిక హక్కులు, రిజర్వేషన్లు, మహిళా హక్కులు మరియు సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న ఢిల్లీలో తుదిశ్వాస విడిచారని ఆ రోజును మహాపరినిర్వాణ దినంగా జరుపుకుంటారని అన్నారు 1990లో భారత ప్రభుత్వం ఆయనకు మరణానంతరం అత్యున్నత పురస్కారమైన భారత రత్న ప్రకటించిందని అంబేద్కర్ కేవలం దళితుల నాయకుడే కాదు ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మేధావని వారు కొనియాడారు

# ఎమ్మార్పీఎస్ - దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర)బీ ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులు, వివక్ష ఇప్పటికీ నిలిచిపోకుండా కొనసాగుతున్నాయనే విషయాన్ని తీవ్రంగా ఖండించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 78 సంవత్సరాలు గడిచినా, సమానత్వం, న్యాయం అనే అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గం ప్రజల్లో పూర్తిగా స్థిరపడలేదని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. "దళితుడు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా అతని మీద దాడులు ఆగడం లేదు" అని పేర్కొన్నారు. ఇటీవలే దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి సీజే గవాయి పై బూటు విసరడం రాజ్యాంగ విలువలను అవమానపరచడమే అని వారు వ్యాఖ్యానించారు. మరోవైపు, కోదాడలో జరిగిన లాకప్ డెత్‌లో కంజర్ల రాజేష్ మాదిగ అనే యువకుడి మృతి ఇప్పటికీ దళితులపై జరుగుతున్న అణచివేతలకు సజీవ సాక్ష్యమని అన్నారు. రాష్ట్రంలోనూ, దేశవ్యాప్తంగా కూడా దళితులపై హత్యలు, అత్యాచారాలు, దాడులు జరగడం ఆగడం లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాజ్యాంగ విలువల రక్షణ కోసం సామాజిక ఉద్యమాలు మరింత బలపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ పార్టీ నాయకులు సిలువేరు శ్రీనివాస్ మాదిగ, రాస మల్ల యాదగిరి మాదిగ, భూరు రవి మాదిగ, మట్ట నరసింహులు, సీనియర్ దళిత నాయకులు భూదాల విజయభాస్కరరావు, మద్దెల సత్యనారాయణ, హనుమకొండ ప్రేమ్ కుమార్, బాలరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్69వ వర్ధంతి

గంభీరావుపేట డిసెంబర్ 6 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజునదళిత సంఘ నాయకుల ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 69వ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, దళితులకు రాజ్యాధికారం వచ్చినప్పుడే అంబేద్కర్ గారికి అసలైన నివాళి అని అన్నారు డాక్టర్ అంబేద్కర్ దళిత పీడిత అన గారిన వర్గాల అభివృద్ధికి చేసిన కృషిని రాజ్యాంగంలో కల్పించిన అవకాశాలను మహిళలకు ఓటు హక్కు అనే వజ్రాయుధాన్ని సమానత్వం తదితర అంశాలపై అంబేద్కర్ కృషిని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి రఘు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బరుకుటం తిరుపతి , రెడ్డి మల్ల రాజనర్సు ,బిట్ల శివ శ్రీనివాస్, లక్కం నాంపల్లి టేకుమల్ల రాజు బరిగెల సురేష్ బరిగెల శేఖర్, దోసల ఉపేందర్ బండమీది దేవయ్య, సురేష్, లు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి - వెంకమ్మగూడాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## - వెంకమ్మగూడా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుండాల సములయ్య.

## - బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం.



నందిగామ:డిసెంబర్ 06(విజన్ ఆంధ్ర న్యూస్): ఆశీర్వదించండి వెంకమ్మగూడా ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్ని,బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వెంకమ్మగూడా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుండాల సములయ్య ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల సమరంలో భాగంగా శనివారం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుండాల సములయ్య గ్రామంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను ఆదరించి గెలిపిస్తే వెంకమ్మగూడా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని,గ్రామ అభివృద్ధి చేస్తానని, గ్రామంలో సమస్యలైనా విద్యుత్ దీపాలు,సిసి రోడ్లు,తదితర సమస్యలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారని పేర్కొన్నారు.బ్యాటు గుర్తుకు ఓటు వేసి గ్రామ సర్పంచిగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.తనతోపాటు తన ప్యానల్ లో ఉన్న వార్డు సభ్యుల అభ్యర్థులను కూడా గెలిపించాలని కోరారు.

# ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవం



నేరేడుచర్ల డిసెంబర్ 6 విజన్ ఆంధ్ర : నేరేడుచర్ల లోని శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి ఆలయం లో ఘనంగా అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవ కార్యక్రమం జరిగింది గత 45 రోజులుగా అయ్యప్ప స్వామి మాలాధారణం ధరించి అయ్యప్ప భక్తులు శబరిమలై బయలుదేరి వెళుతున్న సందర్భంగా ఇరుముడి మహోత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వామి చిట్యాల శ్రీను, ఐల శీను, వేణు గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి బస్సులో తీర్థయాత్రలతో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొనతం కృష్ణారెడ్డి అయ్యప్ప స్వాములు వారి యొక్క బంధుమిత్రులు పాల్గొన్నారు

# బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి ఏఐసిసి ఇంచార్జ్ నుండి పిలుపు..

## త్వరలోనే పార్టీలో, పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామన్న - మీనాక్షి నటరాజన్ భరోసా..

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 06 , (విజన్ ఆంధ్ర) : ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పిలుపుమేరకు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాలు, అభివృద్ధి పై పలు అంశాలపై చర్చించిన అనంతరం మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీకోసం పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డి కి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం మరింత కృషిచేయాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు